ఎమ్మెల్యే పరామర్శ ..



దుబ్బాక మండలం రామక్కపేటలో బీఆర్ఎస్ నాయకుడు రామకృష్ణను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

దుబ్బాక, జనవరి 12 : దుబ్బాకలో శుక్రవారం మృతుల కుటుంబసభ్యులను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. దుబ్బాక వైస్ ఎంపీపీ అస్క రవి తండ్రి సాయిలు అనారోగ్యంతో మృతిచెందగా, ఎమ్మెల్యే హబ్షీపూర్‌లో కుటుంబీకులను, రామక్కపేటలో బీఆర్ఎస్ నాయకులు శ్రీరాం రామకృష్ణ ప్రభు తండ్రి మృతిచెందగా, కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెద్దగుండవెల్లి మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు వేణు కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బీఆర్ఎస్ నాయకులు రొట్టె రాజమౌళి, ఎల్లారెడ్డి, భూంరెడ్డి, నారాగౌడ్, సద్ది రాజిరెడ్డి, ఆస యాదగిరి, స్వామి, బంగారయ్య ఉన్నారు.

'దళితబంధు'ను యాథావిధిగా కొనసాగించాలి

చలో హైదరాబాద్ పోరుగర్జన కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మంగోలు చంటి

చేర్యాల, జనవరి 12 : ప్రభుత్వం దళితబంధు పథకాన్ని యాథావిధిగా కొనసాగించాలని, పారిశుధ్య కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు భూమిగారి రాజేందర్ మాదిగ డిమాండ్ చేశారు. పట్టణంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో చలో హైదరాబాద్ పోరుగర్జన సభకు సంబంధించిన కరపత్రాలు, వాల్‌పోస్టర్లను మున్సిపల్ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, డప్పు కొట్టి, చెప్పు కుట్టి వృత్తిదారులకు నెలకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. నాయకులు భూ మిగారి దామోదర్, హరి, లింగయ్య, మల్లేశం, కరుణాకర్, రామకృష్ణ, ప్రశాంత్, అర్జున్, ఎమ్మార్పీఎస్ నేతలు శ్రీరాం, విష్ణు, విజయ్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలి

మోడల్ స్కూల్ ఆవరణలో ముగ్గులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్

హుస్నాబాద్, జనవరి 12 : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో పాఠశాల విద్యాశాఖ రూపొందించిన 'అంకురం' కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో స్టైలిష్ లేడీస్ ఎంపోరియం-జనరల్ స్టోర్స్‌ను ఆమె ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థినులు వేసిన సంక్రాంతి ముగ్గులను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితా రెడ్డి, కౌన్సిలర్ కొంకటి నళినీదేవి, పాఠశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొ న్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ) Andhra Corporation

సిద్దిపేట మెయిన్ బ్రాంచ్

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిద్దిపేట శాఖ**కు బకాయి రూ. **23,92,494.81** + వడ్డీ+ ఇతర చార్జీలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిద్దిపేట మెయిన్ బ్రాంచ్ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే లాంఛనప్రాయ స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **14.02.2024**న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రిజర్వు ధర **రూ. 35,46,900/-** మరియు బయానా: **రూ. 3,54,690/-**

రుణగ్రహీత : పడకంటి అంజయ్య, తండ్రి పడకంటి తిరుపతయ్య, ఇ.నం. 6-1-63, పాపిలి కాలనీ, సిద్దిపేట-502103

న్యాయోచిత తనఖాపెట్టిన ఆస్తి: శ్రీ పడకంటి అంజయ్యకు చెందిన తెలంగాణ-502103, సిద్దిపేట జిల్లా, సిద్దిపేట, మమ్మయమ్మ టెంపుల్ దగ్గర, పాపిలి వీధి వద్దగల No. 6-1-63 (పాత), H.No. 6-1-69 (కొత్త) కలిగిన ఇంటి ఆస్తి యావత్తూ. భూమి విస్తీర్ణం 174.27 చ.గజాలు మరియు BUA ఆఫ్ 562 చ.అ. (రిజిస్ట్రర్ డాక్యుమెంట్ నం. 1168/2010).

సేల్ డీడ్ & వాల్యుయేషన్ రిపోర్ట్ ప్రకారం సరిహద్దులు :సేల్ డీడ్ ప్రకారం : ఉత్తరం: మంగలి పెంటయ్య మరియు బుక్క నాగయ్య ఇల్లు, దక్షిణం: కల్లెపు రాజయ్య ఇల్లు, తూర్పు: లేన్ మరియు రోడ్ , పడమర: మంగలి బుచ్చయ్య ఇల్లు మరియు ఖాళీ స్థలం.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిపిన తాకట్టు రుణభారాలు: తెలియవు

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా **www.unionbankofindia.co.in, http://www.ibapi.in & సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్ అనగా www.mstcecommerce.com**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

తేది: 12.01.2024 సం/- అధీకృత అధికారి

ప్రదేశం: సిద్దిపేట మెయిన్ బ్రాంచ్

స్టాట్యుటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 30/15 రోజుల అమ్మకం ప్రకటన

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

సిద్దిపేట మెయిన్ బ్రాంచ్

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**కు బకాయి **రూ. 30,82,281.07** (30.11.2023 వరకు వడ్డీ ఛార్జ్ చేయబడినది) + వడ్డీ+ ఇతర చార్జీలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిద్దిపేట మెయిన్ బ్రాంచ్ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే **లాంఛనప్రాయ స్వాధీనం** చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన **14-02-2024**న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర: **రూ. 20,84,000/-** మరియు బయానా డిపాజిట్: **రూ. 2,08,400/-**

రుణగ్రహీతలు: శ్రీమతి తూముల ఎల్లవ్వ, భర్త: శ్రీ తూముల బాలయ్య, ఇంటి నం. 7-4-3, ఫిష్ మార్కెట్ దగ్గర, పాపిలి వీధి, సిద్దిపేట, సిద్దిపేట జిల్లా, తెలంగాణ-502103.

హామీదారులు: శ్రీ పొలస వినయ్ కుమార్, తండ్రి శ్రీ పొలస బాపురావు, ఇంటి నం. 6-4-6, రాంనగర్, సిద్దిపేట జిల్లా, తెలంగాణ-502103.

న్యాయోచిత తనఖాపెట్టిన ఆస్తి: శ్రీమతి తూముల ఎల్లవ్వ, భర్త తూముల బాలయ్యకు చెందిన 200 చ.గజాల మొత్తంలో 25 చ.గజాల విస్తీర్ణపు UDS భూమి మరియు 955 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో తెలంగాణ, సిద్దిపేట జిల్లా, సిద్దిపేట, ప్రశాంత్ నగర్, హైదరాబాద్ రోడ్, కలెక్టర్ ఆఫీస్ వెనుకగల "పిన్నాస్ ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్‌లో రెండవ అంతస్తు, ఫ్లాట్ నం.41, సర్వే నం. 1303లో ఫ్లాట్ నం. S1 (1/8వ వంతు వాటా), ఇంటి నం. 18-19-27/3/A కలిగిన నివాస ఇల్లు. **భూమి సరిహద్దులు:** ఉత్తరం: 21"-00 వెడల్పు రోడ్, దక్షిణం: ఫ్లాట్ నం.42, తూర్పు: ఫ్లాట్ నం. 40, పడమర: 21"-00 వెడల్పు రోడ్. **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: 06'-06" వెడల్పు కారిడార్, తూర్పు: ఖాళీ, పడమర: ఖాళీ.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు: తెలియవు

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా **www.unionbankofindia.co.in, http://www.ibapi.in & సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్ అనగా www.mstcecommerce.com**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

తేది: 12-01-2024

ప్రదేశం: సిద్దిపేట అధీకృత అధికారి

స్టాట్యుటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 30/15 రోజుల అమ్మకం ప్రకటన

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

వివాదాలకు కేంద్రంగా 'మల్లన్న' ఆలయం

- ఈవో, ఏఈవోల మధ్య కోల్డ్‌వార్
- ఏఈవోను బదిలీ చేయాలని కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన కమిటీ సభ్యులు
- కొనసాగుతున్న కుమ్మరి కోటయ్య ఫిర్యాదుల పరంపర
- కోటయ్య ఫిర్యాదు చేస్తే ఒక్కరిపైనే చర్యలు
- ఆందోళనలో ఆలయ సిబ్బంది

చేర్యాల, జనవరి 12 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయం వివాదాలకు కేంద్రంగా మారుతున్నది. దీంతో భక్తులతోపాటు సిబ్బంది ఆందోళనకు గురవుతున్నారు. భక్తులకు సేవలందించాల్సిన కొందరు అధికారులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆలయంలో వివాదాలకు రాజేస్తున్నారు. ఇటీవల రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఆలయంలో సైతం ఇదే పరిస్థితి కనిపిస్తున్నది. ఈవో బాలాజీ, ఏఈవో వైరాగ్యం అంజయ్యల మధ్య కోల్డ్‌వార్ నడుస్తున్నట్లు ఆలయ సిబ్బంది తెలుపుతున్నారు. ఇటీవల కల్యాణోత్సవం సందర్భంగా ఆలయ ఈవోను అధికార పార్టీ నేత ఒకరు మందలించిన విషయాన్ని సాకుగా తీసుకొని ఏఈవో కొందరు అధికార పార్టీ నాయకులు, ఆలయ పునరుద్ధరణ కమిటీ సభ్యునితో కలిసి ఈవోను బదిలీ చేయించేందుకు ప్లాన్ వేసి దానిని అమలు చేసే పనిలో ఉన్నారు. ఇదిలా ఉండగా ఆలయ పునరుద్ధరణ కమిటీ సభ్యులు ఆలయ ఏఈవో వైరాగ్యం అంజయ్యను ఇక్కడి నుంచి బదిలీ చేయాలని, ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణలు, ఫేక్ సర్టిఫికెట్లు, పోలీస్ కేసులు, విచారణ జరగకుండా అడ్డుపడుతున్న తదితర అంశాలతో దేవాదాయశాఖ కమిషనర్ ఫిర్యాదు చేశారు.

కుమ్మరి కోటయ్య ఫిర్యాదులు

కొమురవెల్లి మల్లన్న ఆలయంలోని అధికారులు, సిబ్బందిపై కుమ్మరి కోటయ్య పేరిట రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్‌కు ఫిర్యాదుల పరంపర కొనసాగుతున్నది. ఇటీవల ఆలయంలో కంప్యూటర్ విభాగంలో విధులు నిర్వహించే శ్రీనివాస్‌పై కుమ్మరి కోటయ్య పేరిట ఫిర్యాదు చేశారు. దీంతో కమిషనర్ ఫిర్యాదుపై విచారణ జరిపి నివేదిక పంపించాలని దేవాదాయశాఖ ఉన్నతాధికారులు ఆలయ ఈవోకు ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా కుమ్మరి కోటయ్య పేరిట ఎన్నో ఫిర్యాదులు వచ్చిన్నప్పటికీ కేవలం విద్యుత్ విభాగం ఏఈ బ్రహ్మాండ్లపల్లి అంజయ్యపై మాత్రమే అధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. ఇదే కుమ్మరి కోటయ్య పేరిట అన్ని స్థాయిల ఉద్యోగులు, సిబ్బందిపై ఫిర్యాదుల వచ్చిన్నప్పటికీ కేవలం ఒక్క ఉద్యోగిపై చర్యలు తీసుకోవడంలో కుట్రకోణం దాగి ఉందని పలువురు చర్చించుకున్నారు.

వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరించాలి

మిరుదొడ్డి, జనవరి 12 : గ్రామాల్లోని పేదల భూమి హక్కుల కోసం వీఆర్వో వ్యవస్థ ఎంతో దోహదం చేస్తుందని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్)జాతీయ ప్రధా న కార్యదర్శి పెద్దలింగన్నగారి శంకర్ అన్నా రు. శుక్రవారం హైదరాబాద్‌లోని సీఎం ప్ర జావాణిలో వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

వైన్‌షాపునకు అనుమతి ఇవ్వొద్దు

చేర్యాల, జనవరి 12 : మండలంలోని వేచరేణి శివారులో గుర్జకుంట ఎక్స్ రోడ్డు వద్ద చేర్యాలకు సంబంధించిన వైన్ షాపు ఏర్పాటుకు ఎలాంటి అనుమతి ఇవ్వొద్దని వేచరేణి గ్రామ గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు శుక్రవారం ఎక్సైజ్‌శాఖ రాష్ట్ర కమిషనర్, జిల్లా సూపరింటెండెంట్, చేర్యాల సీఐకి వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు తాళ్లపల్లి వెంకటస్వామిగౌడ్, బూరుగు బాలాజీ, బూరుగు బాలనర్సయ్య, బూరుగు ప్రభాకర్, తాళ్లపల్లి నారాయణ, బూరుగు ప్రేమ్ కుమార్, బూరుగు రవికుమార్, తాళ్లపల్లి అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

16 వరకు కొనుగోలు కేంద్రాలు బంద్

గజ్వేల్, జనవరి 12 : కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) వారు కొనుగోలు చేస్తున్న పత్తి కేంద్రాలకు ఈ నెల 13 నుంచి 16వరకు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కార్యదర్శి జాన్‌వెస్లీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ మార్కెట్‌లో మాత్రం 13న క్రయవిక్రయాలు జరుపుతామన్నారు. తిరిగి సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఈ నెల 17న ప్రారంభిస్తామన్నారు. రైతులు క్రయవిక్రయాల కోసం పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావద్దని సూచించారు.

ఉచిత శిబిరాలు ఎంతో మేలు

మిరుదొడ్డి, జనవరి 12 : గ్రామాల్లోని పేదలకు ఉచిత వైద్య శిబిరం ఎంతో దోహదం చేస్తున్నదని ఎంపీపీ గజ్జల సాయిలు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి టౌన్‌లో నైపుణ్య ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్‌వీఎన్ దవాఖాన సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రంగమైన రాములు, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ మిరుదొడ్డి మండల అధ్యక్షులు తోట అంజిరెడ్డి, మద్దెల రాజేశం, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యనారాయణ, నైపుణ్య ఆర్గనైజేషన్ సంస్థ జిల్లా అధ్యక్షుడు మొగుల్ల ఐలయ్య పాల్గొన్నారు.

కళాశాల ఎదుట సీపీఐ నిరసన

చేర్యాల, జనవరి 12 : కొన్నేండ్లుగా చేర్యాలలో కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను సిద్దిపేటకు తరలిస్తున్న విషయాన్ని తెలుసుకున్న సీపీఐ నాయకులు శుక్రవారం కళాశాల ఎదుట నిరసనకు దిగారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు అందె అశోక్ మాట్లాడుతూ చేర్యాల పట్టణంలోని ప్రభుత్వ భవనంలో 8 ఏండ్లుగా డిగ్రీ కళాశాలలను కొనసాగించి సొంత భవనం నిర్మాణం పేరిట సిద్దిపేటకు తరలించడం సరికాదన్నారు. కలెక్టర్‌తోపాటు సంబంధిత శాఖ అధికారులు స్పందించి చేర్యాలలో కళాశాలను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వలబోజు నర్సింహచారి, కొమ్మ రాజుల తిరుపతి, కర్రె యాదగిరి, ఆరేపల్లి వంశీకృష్ణ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా కృష్ణ

తొగుట, జనవరి 12 : ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా లింగాల కృష్ణను నియమిస్తూ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అభివృద్ధికి చేస్తానని కృతజ్ఞతలు తెలిపారు.

కూరెల్లలో తాగునీటి కటకట

కోహెడ, జనవరి 12 : మండలంలోని కూరెల్ల గ్రామస్తులు నెల రోజులుగా తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ బిల్లు చెల్లించకపోవడంతో అధికారులు ప్లాంట్ పవర్ కట్ చేశారు. దీంతో శుక్రవారం గ్రామస్తులు ప్లాంట్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. గ్రామసర్పంచ్ గాజుల రమేశ్ అన్న గాజుల వెంకటేశ్వర్లకు ప్లాంట్ బాధ్యతలు అప్పగించగా, ప్రజల నుంచి వసూలు అయిన డబ్బులు సొంతానికి వాడుకొని బిల్లులు చెల్లించడం లేదని గ్రామస్తులు రోడ్డుపై నిరసన తెలిపారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తమ ఇబ్బందిని గుర్తించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన

కొండపాక, జనవరి 12 : మండల కేంద్రంలోని ఐవోసీ మీటింగ్ హాల్‌లో శుక్రవారం ఆయిల్‌పామ్ మొక్కల సంరక్షణ కోసం యాజమాన్య పద్ధతులను అధికారులు రైతులకు వివరించారు. అనంతరం ఉద్యానవన శాఖ అధికారి పండరి ఆధ్వర్యంలో డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి ఆయిల్‌పామ్ సాగును క్షేత్ర స్థాయిలో పరిశీలించడంతోపాటు పలు సూచనలు చేశారు. కార్యక్రమం లో ఫీల్డ్ ఆఫీసర్ వెంకటేశ్, ఏవో ప్రియదర్శిని, ఏఈవోలు మౌనిక, రమ్య, ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు అలవాటు కావొద్దు

సిద్దిపేట, జనవరి 12 : యువత డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని హిందువాహిని జిల్లా సంయోజక్ బసవరాజు సత్యం అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని రన్‌ఫర్ యాంటి డ్రగ్స్ అనే 2కే రన్‌ను నిర్వహించారు. హిందువాహిని, భారతీయ సంస్కృతి రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని విక్టరీ టాకీస్ చౌరస్తా నుంచి రూరల్ పోలీస్ స్టేషన్ వరకు రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా 2కేరన్ విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సహ సంయోజక్ శివాజీ గణేశ్, సత్యం, బండి కిరణ్‌కుమార్, ప్రదీప్, పరశురాములు, లక్ష్మణ్ ప్రసాద్, అజయ్, మహేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

గోదా కల్యాణం

సిద్దిపేట టౌన్, జనవరి 12 : సిద్దిపేట రామరాజురావి చెట్టు హనుమాన్ దేవాలయంలో గోదారంగనాయక స్వామి కల్యాణం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అన్నపూర్ణేశ్వరి ఆలయంలో గోదారంగనాయక స్వామి కల్యాణం కనుల పండువుగా జరిగింది.

చైనా మాంజా వాడొద్దు

సిద్దిపేట టౌన్, జనవరి 12 : చైనా మాంజా వాడొద్దని వ్యాపారులు వాటిని విక్రయిస్తే అటవీ రక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఇక్రమొద్దీన్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సిద్దిపేటలో పతంగుల మాంజా దుకాణాలను ఫారెస్ట్ సిబ్బందితో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు దుకాణాల్లో విక్రయిస్తున్న మాంజాలను పరిశీలించారు.

కేటీఆర్‌కు జ్ఞాపికను అందించిన ఖాజా ఆరీఫ్

జ్ఞాపికను అందజేస్తున్న ఖాజా ఆరీఫ్

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 12 : బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఖాజా ఆరీఫ్ కలిసి హిమాన్స్‌తో కలిసి ఉన్న చిత్రపటాన్ని ప్రత్యేకంగా తయారు చేసిన జ్ఞాపికను అందజేశారు. ఆరీఫ్ అందజేసిన ప్రత్యేక జ్ఞాపికను చూసి కేటీఆర్ మురిసిపోయారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు ఆరీఫ్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

స్థలాన్ని కబ్జా చేయలే..

సిద్దిపేట టౌన్, జనవరి 12 : స్థలాన్ని కబ్జా చేశారని తనపై వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని, సొంత డబ్బులతోనే కొనుగోలు చేశానని కౌన్సిలర్ బ్రహ్మం అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కౌన్సిలర్ మాట్లాడుతూ పట్టణ పరిధిలోని 1640 సర్వే నంబర్‌లో మొత్తం రెండెకరాల 11 గుంటలు ఉందని, ఎకరం 5 గుంటలు మాత్రమే పట్టాదారు నదీమొద్దీన్ దగ్గర నుంచి కొనుగోలు చేశానన్నారు. దానికి సంబంధించిన ఆధారాలను పత్రికా ముఖంగా చూపించారు. స్థలానికి సంబంధించిన పత్రాలు తన వద్ద ఉన్నాయని పట్టాదారుల నుంచి తాను రిజిస్ట్రేషన్ చేసుకున్నానన్ని స్పష్టం చేశారు. కొందరు పత్రాలు సృష్టించి వ్యాపారులు ఈ స్థలాన్ని ప్లాట్లుగా చేసి అమాయకులకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఈ ఘటనపై న్యాయం స్థానంలో ఇంజెక్షన్ ఆర్డర్ సైతం తీసుకున్నానని స్పష్టం చేశారు. అభియోగాలను మోపితే పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు.

యువతకు ఆదర్శం 'వివేకానంద'

ఘనంగా వివేకానందుడి జయంతి

గజ్వేల్ అర్బన్ : స్వామివివేకానంద విగ్రహానికి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

చేర్యాల : నివాళులర్పిస్తున్న ఎస్సై దామోదర్

సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో, చేర్యాల, కొమురవెల్లి, మానకొండూర్ మండలాల్లో శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా జరపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ.. యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

-నమస్తే నెట్‌వర్క్, జనవరి 12

తక్షణమే గొర్రెల పంపిణీ చేయాలి

సిద్దిపేట, జనవరి 12 : కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో గొర్రెల పంపిణీ, నగదును బదిలీ చేస్తామని చెప్పి నేటికీ ప్రభుత్వం బదిలీ చేయలేదని గొర్రెల కాపరుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోచబోయిన శ్రీహరియాదవ్ అన్నారు. రాష్ట్ర గొర్రెకాపరుల సంఘం పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు పాతకుల వెంకటేశంతో కలిసి శుక్రవారం సిద్దిపేట కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు మామిండ్ల ఐయిలయ్య యాదవ్, ఉపాధ్యక్షు